



నిర్మలంగావున్న ఆకాశంమీద మినుకు మినుకుమంటూ మెరిసే నక్షత్రాలు. కాంపౌండుని ఆనుకునివున్న మొక్క గాలికి ఊగుతూంది. సుభద్ర చుట్టూవున్న పేషెంట్సుని గమనిస్తూ చాలాసేపట్నుంచి అలా చూస్తూనే వుంది. పేషెంట్లు, తోడువచ్చినవాళ్ళు హాలంతా రద్దీగావుంది. బాయ్ నంబర్ల ప్రకారం ఒక్కొక్కర్నే కన్సల్టింగు రూంలోకి పంపుతున్నాడు.

వొళ్ళో వున్న పాపతలను ఆప్యాయంగా నవరిస్తున్నాడు ఒకతను. భార్యనిఅపురూపంగా పొదివిపట్టుకుని రిక్షావేపు నడిపించుకు వెళ్తున్న భర్త. బెంచీమీద కూర్చున్న ముసలాయనకు కాఫీ తాగిస్తున్న నడివయసావిడ.

ఇలాటి సమయాల్లో రవ్వంత సానుభూతి ఎంత అవసరం అనుకుంటూ నిట్టూర్చింది సుభద్ర. గోడకి తలచేర్చుకుని కళ్ళుమూసుకుంటే ఆమె ఆలోచనలు మూడు నెలలు వెనక్కు—

* * *

"మంచినీళ్ళు" సుభద్రకి వినపడేలా చెప్పాడు రఘురామ్.

వంటగదిలోంచి నీళ్ళగ్లాసుతో రాబోయిన సుభద్ర ముందుగదిలోకి రాగానే ఎవరోపట్టి ఆపినట్లు ఆగిపోయింది. ఒక్కనిముషంసేపు దగ్గు తెరలుతెరలుగా ఊపిరిసలపనివ్వలేదు. గ్లాసులో నీళ్ళు తొణికి చీరమీదా, నేలమీదా చిందాయి. తేరుకుని చెయ్యిముందుకు చాపింది.

భర్తముఖంలోకిచూస్తూ తప్పుచేసినదానిలా తలదించుకుంది. ఆచూపు—అడుగుదూరంలో కుష్ఠువాడ్ని చూసేచూపు—గజ్జికుక్కను చూసే చూపు.

"ఏమిటా దగ్గు?" ఒక్క ప్రశ్నలో అసహ్యాన్నంతా ప్రకటించి రఘురామ్ వెళ్ళిపోయాడు.

కాసేపటికి తేరుకుంది సుభద్ర. ఏందగ్గు ఇది? ఎన్ని కషాయాలుతాగినా అలావస్తూనే వుంది.

* * *

కిష్టాపురం టవునుకి 30 మైళ్ళ దూరంలో వున్న చిన్నపల్లెటూరు. వైద్యసదుపాయంలేదు. మరి అవసరమైతే టవునుకి వెళ్లాల్సిందే. సుభద్రకి పెళ్ళయి పన్నెండేళ్ళయింది. తినితిరిగే జబ్బులే తప్ప ఎప్పుడూ వైద్యం అవసరపడలేదు. ఆరోజునుంచీ భర్త ఎదురుపడటానికి అభిమానపడి తప్పించుకుతిరుగుతూంది.

ఓరోజు సాయంత్రం బడినుంచివస్తూనే రఘురామ్ చెప్పాడు. "రేపు టవున్లో లైన్సు క్లబ్ ఉచిత వైద్యశిబిరం పెడ్తున్నారట. దేవయ్యపంతులుగారు వెళుతున్నారు ఆయనతో వెళ్ళిరా" అని

ఉచితం అన్నందుకు తిరణాల ప్రజల్లాగా వచ్చారు జనం. అవసరమనిపించిన టెస్టులు వెంటవెంటనే జరుపుతున్నారు డాక్టర్లు. సుభద్రకు టి.బి. అని తేల్చారు.

జబ్బు పేరువిన్న సుభద్రకు ఆరోజు భర్త చూపు గుర్తుకొచ్చి వొళ్ళంతాచెమటలుపట్టాయి

"నా నర్సింగ్‌హోమ్ ఈ దగ్గర్లోనేవుంది. వొచ్చి చూపించుకుంటూ వుండమ్మా" అని సలహాఇచ్చాడు డాక్టరు. దేవయ్యపంతులు దారిపొడుగునా ధైర్యంచెప్పాడు.

మందులచీటీ కొడుకుచేతికిచ్చి "మీ నాన్నకి చూపించు" అంది. రఘురామ్ బల్లమీద వుంచేశాడు.

* * *

అతనిలోమార్పు 'ఆరోజునుండే' కనపడింది. సుభద్రతో వైరం పెట్టుకున్నట్లు మాటలు మానేశాడు. తనపనులు తానే చూసుకుంటున్నాడు. పొరపాటున మంచినీళ్ళు అందించబోతే అసహ్యంతో మొహం తిప్పుకుంటున్నాడు.

'వొంట్లో ఎలాగుంది? తిన్నావా? తినలేదా?' అన్న పరామర్శలేదు. మందు చీటీ ఏచిత్తు కాగితాలతోకలిసి ఏగాలికి ఎగిరిపోయిందో. రోగంబాధకన్న అతని ప్రవర్తన మార్పు, చూపులు, చేష్టలు అవి ఎక్కువ బాధ పెడ్తున్నాయి సుభద్రని.

పదిహేనేళ్ళ వయసపుడు భర్త ఇంట్లో అడుగుపెట్టింది. పదేళ్ళు చాకిరీతో గడిచిపోయాయి. ఏనాడూ సరైన తిండిలేదు. జబ్బుని తెలిసీ మందులిప్పించమని నోరువిప్పి అడగలేదు. ఈ చిరాకూ, కోపం ఎందుకో మరి. మనిషన్న తర్వాత జబ్బులు రాకుండానే వుంటాయా? అతనికి తెలియని విషయాలా ఇవన్నీ—

పిల్లలకి తల్లి జబ్బుని వర్ణించిచెప్పి బెదురు పెట్టాడు. వంటింటి ఛార్జి తానేతీసుకున్నాడు. భార్య ఉనికిని నిస్సహాయతనీ పూర్తిగా విస్మరించాడు అతను. సుభద్రకి వెనకాముందూ తోచకుండాఅయిపోయింది. ఒకరిద్దరితో, ఇరుగుపొరుగులతో ఇంటివిషయాలు చెప్పుకునే అలవాటులేదు ఆమెకు. రోజులు గడుస్తున్నాయి. గొంతుమంట ఛాతీలో నొప్పి కదుపు కదిలిపోయే దగ్గు బలహీనత, తిండి సహించకపోవటం మనసులో బాధ దుఃఖం నిస్సహాయత చురకత్తులవంటి అతని చూపుల్నీ నిర్లక్ష్యాన్నీ ఇకభరించలేక ఓరోజు బడికివెళ్తున్న అతన్ని

**పదిహేనేళ్ళ వయసపుడు భర్త ఇంట్లో అడుగు పెట్టింది. పదేళ్ళు చాకిరీతో గడిచిపోయాయి. ఏనాడూ సరైన తిండిలేదు. జబ్బుని తెలిసీ మందులిప్పించమని నోరువిప్పి అడగలేదు. ఈ చిరాకూ కోపం ఎందుకో మరి. మనిషన్న తర్వాత జబ్బులు రాకుండానే వుంటాయా?**


UTTAM

అపి 'మీ ఉద్దేశం ఏమిటి?' అంటూ వినికి పించి.

"నోటితో చెపితేగాని అర్థంకాదన్నమాట" ఓరగాచూసి తలతిప్పుకున్నాడు.

"చూడూ. నేను మామూలు ఐడిపంతుల్ని. పిల్లలకీ నాకూ ఏ జబ్బు అంటుకోక ముందే మళ్ళీమళ్ళీ చెప్పించుకోకుండా మీ పుట్టింటి కెళ్ళిపోతే సంతోషిస్తాను. ఊళ్ళో నాకున్న పేరు తెలుసుగా. ఇక నన్ను ప్రశ్నలువేసి విసిగించకు" చాలా మామూలుగా పాఠంలాగా చెప్పేసి కర్రగేటుతీసుకుని వెళ్ళిపోయాడు.

సుభద్ర స్థాణువైంది. పుట్టిల్లా? అదివుందా తనకు. దేవుడులేని గుడిలా తండ్రిలేని ఇల్లు సవతితల్లి అంతే ఇంకే ఆలోచనా రాలేదు. పిల్లలూ ఇల్లూ అడ్డురాలేదు.

* * *

గడియారం తొమ్మిదిసార్లు కొట్టటంతో సుభద్ర నిద్ర నుంచి లేచినదానిలా తలతిప్పి చూసింది. వసారా అంతా ఖాళీఅయిపోయింది.

'డాక్టరుగారు వెళ్ళిపోతారు. తొందరగా లోపలికివెళ్ల' అన్నాడుబాయ్ ఆమెను. కొంచెం సందేహించి స్వింగ్‌డోర్ తెరచుకుని డాక్టరు గారి గదిలో ప్రవేశించిందామె.

నమస్కరించి "నా పేరు సుభద్ర. మూడ్నెల్లక్రితం నాకు టి. బి. అని చెప్పారు" అన్నదామె.

"మందులు వాడుతున్నారా?"

కాపితే గాజుకునేమంటలా గుండెల్లోంచి దుఃఖం ... ... ... గలేదు.

"చెప్పమ్మా" విసుగ్గా అన్నాడు వినయ్.

"నా భర్త నన్ను వదిలేశాడండి" అన్నదామె గద్గదంగా.

అతని కనుబొమలు ముడిపడ్డాయి.

"నా జబ్బు ఒక కారణం అంతే. మా ఆయన అక్కడ హైస్కూల్లో టీచరు. చావంటే భయపడికాదు డాక్టరుగారూ. ఈ జబ్బు మూలాన్న మాత్రం నేను చచ్చిపో గూడదు. మీరు నాకు ఎలాగైనా సాయం చెయ్యాలి మీ మీద ఆశ పెట్టుకుని యింటినుంచి వచ్చాను" - ఆపైన మాటలు రాలేదు.

డాక్టరు ఆమెను పరీక్షగా చూశాడు. పాలిపోయి బలహీనంగా వుంది. అమాయకంగా వుంది.

"కూర్చోమ్మా" అన్నాడు. సుభద్ర కూర్చుంది అతనికెదురుగా స్టూలుమీద.

"అతనికి మీరంటే ముందు నుంచీ యిష్టం లేదా?"

"ఇష్టం. ఇష్టం లేకపోవటం అన్న ఆలోచన ఎప్పుడూ రాలేదు". మధ్యలో ఆగి ఆగి చెప్పుకుపోయింది. మా అత్తగారు పోయే వరకూ ఆవిడదే పెత్తనం. నా ప్రమేయం ఎందులోనూ లేదు. ఉదయం లేచింది మొదలు పడుకోబోయేవరకూ నాకు పనే. నాకు ముగ్గురు పిల్లలు. మా ఆయన పైకి వెళ్ళి అవీ చెప్పు



## అప్పు

"నీకు అప్పు ఇస్తాను గాని ఓ షరతు" అన్నాడు శెట్టి అప్పారావుతో.

"చెప్పండి" అన్నాడు అప్పారావు.

"నువు రైలు ప్రయాణం చెయ్యనని హామీ ఇవ్వాలి" అన్నాడు శెట్టి.

—ఎమ్. సీత (శ్రీశైలం)

కుని ప్రొద్దుపోయి యిల్లు చేరేవారు వన్నేం చెప్పు, యిలాగే గడిచాయి."

డాక్టరు అంత సానుభూతిగా వింటాడను కోలేదు. కేవలం ఆశతో వొచ్చింది. మనసులో వ్యధనంతా బయటికి చెప్పుకునేసరికి ఎంతో హాయిగా తేలికపడింది. ఆయన ఎంతో ఆత్మీయుడిలా తోచాడు.

"చూడండమ్మా మీ కేసు గవర్నమెంటు హాస్పిటల్‌కి రికమండ్ చేస్తాను. ఈ రాత్రికి యిక్కడే వుండండి. బాయ్‌కిచెప్పి వెడతాను" అంటూ లేచాడు. ఏదో అనబోయిందామె. డాక్టరు గమనించనేలేదు.

* * *

గ్రిల్ వరండాలో చీర పరచుకుని చేతి సంచి తలకింద వుంచుకుని పడుకుంది సుభద్ర. బాయ్ తలుపులన్నీ వేసుకునివచ్చి "ఎందపడుకున్నావెందుకమ్మా ఆ బెంచీ మీద పడుకో" అనేసి అవతలికిపోయాడు. సుభద్ర పక్క బల్లమీదికి మార్చుకుంది. ఆలోచిస్తూ పడుకుంది. మనిషి బ్రతకటానికి డబ్బు. కీర్తి పదవి పోతాయా. ఏవంత ప్రేమ. దయా సానుభూతీ కావద్దూ అనుకుంది. అలసిపోతున్నా నిద్రరావటంలేదు. దాహమేతే కూజాలో నీళ్ళు వొంపుకుని కడుపునిండా తాగింది. ప్రశ్నార్థకంగా నిలిచిన భవిష్యత్తు. పిల్లలు గుర్తుకొస్తే కళ్ళనిండా నీళ్ళు వచ్చాయి. తన్ని వొదిలి క్షణం వుండని హేమ. కథలుచెప్పించుకుంటూ అన్నంతినే హేమ రాజా మధూ ఎవరు చూస్తారువాళ్ళని. తను లేని లోటుని వాళ్ళు ఎట్లా పూడ్చుకుంటారు? పంతాలకిపోయి పిల్లలకి దూరమయ్యానా అనుకుంటుంటే కంటి కొలకులమీదుగా కన్నీళ్ళు చెక్కిళ్ళని తడిపి వేశాయి. ఎంత రాత్రయిందో - గూర్ఖాచప్పుడు.





గోల్డన్ జర్దా

స్వచ్ఛమైన. మంచి సువాసన గల పొగాకుతో ఆరోగ్యప్రదంగా మిశ్రమంచేసి తయారుచేయబడినది

నిర్మాత: శ్రీ బాలాజి ప్రొడక్ట్స్

జనరల్ బజారు సికింద్రాబాదు-3 ఫోను ఆఫీసు: 76400 ఫాక్టరీ: 74078



### బాధ

"జైలులోవున్నందుకు బాధగావుందా"? అడిగాడో దొంగ మరోదొంగను.

"నాకేం బాధలేదు, కానీ పాపం ఆయనేం పెద్ద నేరంచేశాడని మనకన్నా పెద్దగదిలో వేశారు?" అన్నాడు జైలు అధికారిని చూపిస్తూ.

—కె.వి. సత్యనారాయణమూర్తి
(కందుకూరు)

పక్కకు తిరిగినప్పుడు బెంచీగట్టిగా వొత్తుకుంది. డాక్టరుగారు గవర్నమెంటు ఆస్పత్రికి పంపుతానన్నప్పుడు మాత్రం అక్కడికి మాత్రం వొద్దు. తిండికీ మందులకీ సరిపోయేలాగ ఎక్కడయినా పని యిప్పించమని అడగాలి అనుకుంటూ కళ్ళుమూసుకుంది.

* * *

క్లినిక్ వెనుకభాగాన పెదహాలు. అందులో పది మంచాలు. పగలంతా కాంపౌండులో చెట్ల కింద గడుపుతుంది. రాత్రుళ్ళు వరండాలో. వాయ్ ఆసరాతో రెండు మూడిళ్ళలో పనికోసం ప్రయత్నించింది సుభద్ర. తనవంటి రోగిష్టి దానికి పని అంత సులువుగా దొరకదని గ్రహించింది. నాలుగోరోజు డాక్టరుగారు ఆమెను పిలిపించాడు. చలపతిగారి వివరాలు చెప్పాడు. "ఆవిడ డాక్టరు. ఆయన లాయరు. ఇద్దరు పిల్లలు. ఆయన తల్లి పక్షవాతంతో మంచాన పడివుంది. ముఖ్యంగా ఆవిడను చూసుకోవటానికి నమ్మకమైన మనిషి కావాలి. అడ్రసు రాసిసాను. వెళ్ళి కనపడండి" అని.

సుభద్ర డాక్టరుగారికి కృతజ్ఞతతో నమస్కరించింది. మౌనంగా అడ్రసు కాగితం అందుకుంది.

* * *

చలపతిగారిల్లు తేలికగా దొరికింది. కాలింగ్ బెల్ విని స్వయంగా ఆయనే తలుపు తెరిచాడు. సుభద్రను అంచనా వెయ్యటానికన్నట్లు పరీక్షగా చూశాడు.

"చూడమ్మా. డాక్టరు నాకంతా ఫోన్ చేసి చెప్పాడు. నువ్వు నమ్మకంతో మసలుకుంటే యిక్కడ నిశ్చింతగా వుండొచ్చు. పిల్లల మీద నీడ కూడా పడకూడదు. ఔట్ హవుస్‌లో ఒక గదిలో నువ్వుండవచ్చు. ఎటొచ్చీ మా అమ్మకి ఏ యిబ్బందీ లేకుండా చూసుకోవాలి. మా ఆవిడ డాక్టరు గనుక నీకు మందులవీ చూస్తుంది. అది వేరే విషయం అనుకో" అంటూ వివరంగా చెప్పారు. మౌనంగా తల వూపింది సుభద్ర.

"జబ్బు మూలంగా నేనా నిన్ను వదిలేశాడు?" అని అడిగాడు.

తల దించుకుంది సుభద్ర. ఆయన కేన్ కుర్చీలో కూర్చున్నాడు. సుభద్ర వరండా కొసన నేలమీద కూర్చుంది.

"ఏం చదువుకున్నావు?"

"మా వూళ్ళో తొమ్మిదివరకూ" అని జవాబిచ్చింది.

"ఏ ధైర్యంతో యిల్లు వొదిలి వచ్చేశావు? జబ్బు వచ్చిందన్న కోపంతోనో మందులకు ఖర్చు చెయ్యలేకనో నాలుగు మాటలు అన్నాడేమో. నాల్రోజులుపోతే అతను మందులిప్పించక వదిలేస్తాడా గాలికి. ఇంతలో తొందరపడ్డావు" అన్నాడు మందలిస్తున్నట్టు.

"కాదు" తల అడ్డంగా వూపింది.

"ఏవిధంగా తెలుసుకున్నావు?"

"అతని ప్రవర్తన"

"అదే ఎలా? కొట్టేవాడా? తిట్టేవాడా? వాతలు పెట్టాడా? హింసించాడా?"

సుభద్ర మౌనం ధరించింది. అది గ్రహిం


పవిత్ర రుద్రాక్ష

1 నుండి 14 ముఖములు గల పవిత్ర రుద్రాక్షలు, చందనం, తులసి, పసుపువదిమరియు స్ఫటిక రంగుల జపమాలలు, శిలాజిత్తు, గోరోజనం, దక్షిణావర్త శంఖము, అదృష్టమును కల్పించే శ్రేష్ఠమైన రాళ్లు లభించును. కోరినవారికి ధరలపట్టి పంపబడును. హిందీ లేక ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Jagdamba Bhawan
(A.M.) Sonepat-131 001.



వివాహాది శుభ కార్యములకు.
విందు భోజనములకు.
ప్రతి నిత్యము మీ ఇంటి వాడుకకు.
నమ్మకమైన
పాత బియ్యం
పరిశుభ్రముగా బాగు చేయబడినది.
శ్రీ విజయ రైస్ కంపెనీ
గవర్నరుపేట - విజయవాడ-2
ఫోన్ చేసిన వెంటనే హోంమడెలివరీ చేయబడును
ఫోన్: 73704

పలావ్, బిరియానికి పనికివచ్చు
సువాసన గల బాసుమతి
బియ్యం కూడా లభించును.





నూతన యవ్వనం పొందండి.

జీవితసుఖములేనివారు.నరములబలహీనతధాతు బలహీనతలనుతొలగించుకొనిసర్వవిధములశక్తిని. వృద్ధిచేసికొనియవ్వనసంతోషములతోఆనందమనుభవించవచ్చును.ఇతరచికిత్సలవలనప్రయోజనముపొందకవిసుగుచెందినవారుసర్వవిధములసంపూర్ణసుఖముపొందుచున్నారు.దీర్ఘరోగములకుచర్మవ్యాధులకుసెక్సుబలహీనతలకుజయప్రదంగాచికిత్సచేయుటలోప్రసిద్ధిపొందినసెక్స్‌స్పెషలిస్ట్.

కవిరాజ్ డా॥ డి.హనుమంతరావు, L.I.M.S

మహంకాళీవీధి, సికింద్రాబాదు.

సంప్రదించువేళలు: ఉదయం8నుండి12వరకు,మరియుపగలు3నుండి రాత్రి7వరకుఆదివారంఉదయం8నుండి12వరకు.

సలహాఫీజు: రూ॥10లు.మందులచార్జీలుప్రత్యేకం.

ప్రతినెల 4.5 తేదీల్లో విశాఖపట్టణం హోటల్ డాల్ఫిన్ డాబాగార్డెన్స్‌లో క్యాంపు కలదు.

B P RAJU

వలసిందేగాని పెళ్ళి విషయం అంటే విషయం కాదు గను.

"సరే. యీ రోజుల్లో తియ అంటె భయ పడవలసిందేమీలేదు. ఎలాగో నయం చేసు కుంటావు. తర్వాత ఏంచేద్దామని?"


ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★ 100% పాలియస్టర్ చీరలు.
★ ఫుల్‌వాయిల్, ఆఫ్ వాయిల్ చీరలు
★ షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★ డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★ స్కూలు యూని ఫారంలు _ వగైరాలకు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
J.D. హాస్పటల్ రోడ్డు,
గవర్నరుపేట.........విజయవాడ - 2.



నూతన యవ్వనం పొందండి!
సంతాన వంతులు కండి!
చర్మవ్యాధుల నుండి విముక్తులు కండి!

హస్తప్రయోగము వలన కలుగు నరముల బలహీనత, శీఘ్ర స్ఖలనము. అంగము చిన్నదగుట; అవసర కాలమందు అసంతృప్తి, సంతానము లేకపోవుట, సమస్త చర్మవ్యాధులకు అద్భుత చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు.
ప్రతి ఆదివారము భీమవరం షణ్ముఖలాడ్జినందు ఉ.9. నుండి సా 6-30 వరకు క్యాంపు కలదు.
డా॥ డి. మార్కండేయులు, ఆయుర్వేదభిషక్
సెక్స్ అండ్ స్కిన్ స్పెషలిస్టు
పార్కురోడ్, గుడివాడ-521301. ఫోన్: 522 & 540


తలెత్తి దీనంగా చూసింది సుభద్ర. గోడ మీద పానుపిడ నల్లగా గరగిరా తిరుగుతూంది. సుభద్ర వొళ్ళు జలదరించింది.

"నీ కొచ్చిన జబ్బు అతనికే వస్తే ఏమ య్యేది? ఆలోచించు నిన్ను వొదిలించుకోవ డమే అతని ఉద్దేశం. నీ రోగం వంక చెప్పి మళ్ళి పెళ్ళి చేసుకుంటాడు. హాయి గా ఉంటాడు మరి నీ సంగతి ఏమిటి?"

సుభద్ర గుండెలు చప్పుడు వినపడేంత వేగంగా కొట్టుకున్నాయి.

"కేసు పెట్టు. నీ తరపున ఒక్క మనిషి నిలబడితే చాలు"

"కేసా?" అప్రయత్నంగా చెయ్యి గుండెల మీదికి పోయింది. మంగళసూత్రాలు గుచ్చు కున్నాయి.

కేసు పెట్టి కోర్టుకి రప్పించనా? రాఘవ మాష్టారంటే ఎంత పేరు స్కూళ్ళో.

"పన్నెండేళ్ళు కాపరంచేశాక, ముగ్గురు పిల్లల తల్లివని ఎంచక నిర్దాక్షిణ్యంగా వెళ్ళ గొట్టాడు." లాయరుగారు ఆగాడు. ఏం ఆలో చించుకున్నాడో. సూత్రాల్ని గట్టిగా పట్టుకున్న ఆమెవైపు చూశాడు.

"సరే పద" అంటూ సుభద్రకు లోపలికి దారి చూపి అందరికీ పరిచయం చేశాడు.

* * *

సుభద్ర ఆ యింట్లో చేరి వారమయింది.... డాక్టరు వినయ్ దగ్గర ట్రీట్‌మెంట్ నడుస్తూనే ఉంది. తన కథ వినిపించి జానకమ్మ సాను భూతిని సంపాదించుకుంది.

నాయర్ కంచంలో అన్నం కూర వేసి యిస్తాడు. తన గదికి తెచ్చుకుని తింటుంది. పగలు జానకమ్మకి కాలక్షేపం అయ్యేలా గ చూడాలి. రాత్రుళ్ళు పిల్లల గురించి వేదన— బెంగ— కన్నీళ్ళ మధ్య ఎప్పుడో కలత నిద్ర.



ప్రాణాలతో....

ఓ సినిమా నటుడి భార్యని కిడ్నాప్ చేశాడు దొంగ.

"వెంటనే మాకు లక్ష రూపాయ లిస్తేనే గాని నీ భార్యని ప్రాణాలతో అప్పగించం" ఫోన్ చేసి చెప్పాడు.

"లక్షా పదివేలిస్తాను; ప్రాణాలతో అప్పగించకపోతే..." అన్నాడా సినిమా నటుడు వెంటనే.

—కిషన (హైదాబాద్)

రోజులు గడుస్తున్నాయి. చక్కని యిల్లు. చదువుకున్న దంపతులు. పిల్లలు— కారు. ఇల్లంటే ఇలా వుండాలని ముచ్చటపడుతుంది సుభద్ర. మమతాదేవి నలుపయినా పోలికలు తీర్చిదిద్దినట్లుగా వుంటాయి. వొత్తయిన తల కట్టు. మనిషి ఆరోగ్యంగా వుంటుంది. ఆవిడ పుదయం ఎనిమిదికే హాస్పిటల్‌కి వెళ్తుంది. తర్వాత లాయరుగారు పిల్లలు ఒక్కొక్కరే బయటికి వెళ్ళిపోతారు. అంత పెద్ద యిల్లు నిశ్శబ్దమైపోతుంది. ఒకో రోజు మమతాదేవి భోజనానికి కూడా రాదు. సాయంత్రం టీ మాత్రం పిల్లలతో ముచ్చట్లు చెపుతూ తాగు తుంది. మళ్ళా ఆరుగంటలకంతా క్లినిక్ వెళు తుంది. ఇంచుమించు లాయరుగారికార్యక్రమం అంతే. తిరిగి రాత్రి ఏ వేళకి వస్తారో అంతు పట్టేదికాదు.

ఒకరోజు వాళ్ళిద్దరూ డోర్ కర్టెన్సు విష యమై వాదించుకుంటున్నారు. ఆవిడకి లేత రంగులు యిష్టమైతే ఆయనకి ముదురురంగులు నచ్చుతాయిట.

'ఇదీ వరస. ఒక్కమాట వినదు. నా కొడుక్కి సుఖంలేదు. మళ్ళి ప్రేమించుకునే చేసుకున్నారు.' అంటూ గొణుక్కుంది జాన కమ్మ. కోడలిమీద ఎన్నో చెపుతూనే వుంటుంది. రోజూ కోడలు వచ్చి కాసేపు తన దగ్గర కూచుని మాట్లాడి వెళ్ళాలని ఆవిడ కోరిక.

జానకమ్మ చెప్పేవన్నీ మౌనంగా విం టుంది సుభద్ర ఏరోజయినా చలపతిగారు

## యువతరానికి పిలుపు!

ఆంధ్రుల, ప్రవాసాంధ్రుల సమస్యలకు అద్దంపట్టే ఒక ప్రతిష్ఠాకరమైన వార్తా వార పత్రిక నిర్వహిస్తున్న రచనల పోటీకి వైవిధ్యంగల రెండు అరటావులకు మించని మినీ కథలు. బాలకథలు. ఆరులైన్లకు మించని కవితలని యువతరం నుండి ఆహ్వానిస్తున్నాం. బహుమతుల సంఖ్య 9. ఉత్తమంగా ఉన్న 3 కథలకు, 3 బాలల కథలకు చెరో బహుమతి రు75 3 ఉత్తమ కవితలకు చెరో బహుమతి రు 25. రచనలు తిప్పి పంపబడవు. మీ రచ నలు మే 31వ తేదీ లోగా ఆర్. కె. పబ్లికేషన్స్, ఇచ్ఛాపురం 532312 కి పంపాలి.



### సంజాయిషీ

"అర్ధరాత్రివేళ వీధుల్లో తిరుగుతున్న ఓ ఆసామిని పోలీసు నిలేశాడు.

రాత్రివేళ తిరగడానికి ఏమిటి పని?" అడిగాడు.

"బాబూ! ఆ సంజాయిషీ ఇచ్చుకో గలిగినట్లయితే ఇంటికెళ్ళి మా ఆవిడకే ఇచ్చుకునేవాడ్ని" అన్నాడా ఆసామీ.

—జి. శాంతికుమార్ (మెదక్)

ఆవిడ గదిలోకి వచ్చి ఓ అయిదు నిమిషాలు పలకరించివెళ్తే ఆవిడకి పండగయిపోతుంది.

* * *

సుభద్ర క్రమేణా కోలుకుంటున్నది. మొహం తేటపడింది. కళ్ళల్లోకి మునుపటి కళ వచ్చింది. నాయర్ అన్నం ప్లేటు చేతికి అందిస్తాడు యిప్పుడు. ఏవో వికారపు చేష్టలు చెయ్యబోతాడు. రోడ్డుమీద ఏ పిల్లల్ని చూసినా తన పిల్లలు గుండెల్లో మెదులుతారు. తప్పనిసరిగా మనసు మళ్ళించుకుని జానకమ్మగారి దగ్గర కూచునేది. జానకమ్మ కోసం వొచ్చే వాళ్ళంతా సుభద్రకి పరిచయమైపోయారు. వాళ్ళ ప్రశ్నలు, సానుభూతి మాటలు తప్పనిసరిగా భరించేది.

* * *

ఆదివారాలు చలపతిగారు మమతాదేవి యింట్లోనే వుండిపోతారు. అతిచిన్న విషయం మీద మొదలుపెట్టి ఎంతో తీవ్రంగా వాదించుకుంటారు. ఏ పేషెంటయినా అదీ మగవాడు ఏదయినా ఖరీదయిన గిఫ్టు ఆవిడకిస్తే చలపతిగారికి వొళ్ళంతా కారం రాసుకున్నట్టుంటుంది. ఏవో వుద్దేశాలు అపాదించబోతారు- అక్కడ్నుంచీ యిద్దరూ కాసేపు యింగ్లీష్‌లో పోట్లాడుకుంటారు. ఆవేళసరిగా అదేఘట్టంలో కాలింగ్‌బెల్ మోగటం వాళ్ళ ఫామిలీ ఫ్రెండ్స్ రావడం జరిగింది. వాళ్ళ చెల్లెలూ, మరిదీ ఢిల్లీనుంచి వస్తే వాళ్ళనికూడా తీసుకొచ్చారు. క్షణంలో వాతావరణం మారింది.

రావుగారూ మమతాదేవీ పక్కపక్కనే సోఫాలో కూర్చుని అన్యోన్యదంపతులయిపోయారు.

"మమతాదేవిగారూ, లాయరుగారి వాదన మీరెప్పుడైనా విన్నారా?" ఆవిడ అడిగింది.

"పెళ్ళయిన కొత్తలో మురిపంగా వినేదానిని. ముద్దాయిగారమ్మన్నారు. వాళ్ళుమండి వూరుకున్నాను"

"నాకూ వుండేది. మా ఆవిడ వార్డులో తిరుగుతుంటే చూడాలని. పేషెంటుగా రమ్మంటుందేమో అని భయపడి వూరుకున్నా" మళ్ళా నవ్వులు.

"మావారు మాత్రం తీసిపోయారా. నెల్లాళ్ళ నుంచీ పనిమనిషి లేదు. వంటమనిషిని పెట్టనా అంటున్నారు. వొళ్ళు మండించే సరసం అంటే ఇదేకదూ."

"బావగారు కూతురు పెళ్ళి చేస్తారట"

"విజయ ఇంకా చిన్నదేగా"

"అసలు విషయం వేరేవుంది. ఆలీఖాన్‌తోనో ఆగాఖాన్‌తోనో పాటకచేరీ పెట్టిస్తాడట ఆయనకి ఇప్పటికే డెభ్భయ్యేళ్ళు. మరి తర్వాత పెళ్ళిచేస్తే అప్పటికి ఆయన వుంటాడో వూడతాడో. అప్పుడిక కచేరీ ఎవరిచేత చెయిస్తాం అంటున్నాడు అమాయకంగా. మళ్ళా నవ్వులు మధ్య కాఫీలు. సాయంత్రం పార్టీకి రమ్మని ఆహ్వానించి వెళ్ళిపోయారు వాళ్ళు.

ఆ రాత్రి ఆలోచనలతో నిద్రలేదు సుభద్రకు. అభిప్రాయాలు కలవ్వు. రోజూ రీతగా దాలు అయినా కలిసి బ్రతుకుతున్నారు. ఐయ



పరములు బలహీనత, ధాతుదౌర్బల్యము, వీర్య నష్టము, సుఖదాంపత్య జీవితమునకు ఉత్తమ చికిత్స. సుఖవ్యాధులు, చర్మవ్యాధులు మొదలగు దీర్ఘ వ్యాధులకు సంప్రదించండి.

అనుభవముగల ఆయుర్వేద వైద్యులు

Dr. B. H. HANUMANTHA RAO
(Govt. Regd.)

ప్రతినెలా ఖమ్మం హోటల్ మయూరి (శేష్‌మహల్ లాడ్జి)లో 23, 24, 25 తేదీల లోనూ నెల్లూరు అజంతా లాడ్జి ట్రంకురోడ్‌లో 3, 4, 5, 6 తేదీలలో క్యాంపు కలదు. సంప్రదించండి.

ఆశా క్లినిక్

విజయాటాకీసువద్ద విజయవాడ-2.






అన్ని రకముల కాలిక్యులేటర్లు :

సోనోవిజన్,

ఏలూరు రోడ్డు, విజయవాడ-2.

* ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రత్యేక తగ్గింపు కలదు.






మీరు నిత్యంప్రేమించే సువాసన

లావణ్యా

బ్యూటీ టాల్కమ్ పౌడర్

SUVARNA

HIRUSAH ENTERPRISES
KANCHIPURAM-631 501

టికి ఎంతో ఆదర్శంగా కనిపిస్తారు. ఎందు చేత ? పరువు, ప్రతిష్ఠ, హోదా కాపాడుకోవా లంటే యీ నటన అవసరమేమో మరి అనుకుంది.

*  *  *

కొత్తగా రంగంలోకి డ్రైవరు వీరభద్రం ప్రవేశించాడు. సుభద్రను చూసినపుడల్లా ఏదో ఓ వెకిలిచేష్ట చెయ్యందే వూరుకోడు.

తగినంత విశ్రాంతి, మమతాదేవి యిచ్చే టానిక్కులూ, శుభ్రమైన తిండీ సుభద్రను అనుకున్న దానికన్నా ముందుగానే మామూలు మనిషిని చేశాయి. వొంటికి మెరుపూ, నునుపూ వచ్చాయి. ఒ రోజు మధ్యాహ్నం మమతాదేవి లంచి పూర్తి చేసుకుని వెళ్ళబోతూ జానకమ్మ గదిలోకి తొంగిచూసింది. జానకమ్మ నిద్ర పోతూంటే సుభద్ర ఖాళీగా కూర్చుని వుంది.

సుభద్రను బయటికిపిల్చి తీరిక సమయాల్లో వూరికే కూర్చునే బదులు పక్కనే వుంది మహిళామండలికి వెళ్ళి ఏ అల్లికలో నేర్చుకో వచ్చుగదా, చదువులేనపుడు అలాటి చేతిపనులు ఆడవాళ్ళకి అండగా నిలుస్తాయి' అని సలహా ఇచ్చింది.

*  *  *

మమతాదేవి సలహామేరకు బుట్టలు అల్లటంలో త్వరలోనే ప్రావీణ్యం సంపాదించింది సుభద్ర. వీలు చూసుకుని అల్లి ఫాన్సీషాపులో ఇస్తే అమ్మి కొంత కమిషన్ చేతిలో పెడతాడు అతను.

జానకమ్మకు బి.పి. ఎక్కువయింది. పరధ్యానంగా తనలో తాను గొణుక్కుంటుంది. చలపతిగారికీ ఆవిడకీ నాల్రోజులకో వారానికో తగాదాలు మామూలే. సుభద్రకిప్పుడు అలసట ఆయాసం లేవు. పూర్తిగా ఆరోగ్యం చిక్కినట్లే, డాక్టర్ వినయ్ దగ్గరకు వారం వారం వెళ్ళి చూపించుకుని వస్తుంది. వొంటరిగాఉన్నపుడు నాయర్‌తోనో డ్రయివర్‌తోనో బెడద తప్పదు.

*  *  *

పిల్లలకోసం సుభద్ర మనసూ శరీరమూ తపించిపోతున్నాయి. ఉత్తరం రాయాలనుకుని ఎందుకనో విరమించుకుంది.

మమతాదేవి ఇంటిచుట్టూ చక్కని పూలతోట. సాయంత్రం అయేసరికల్లా ఏ పువ్వేది ఏ వాసనో తెలీకుండా అన్నన్ని పరిమళాలు. పూలుచూసి ఆనందించటమేగాని కూర్చిపెట్టుకుని ఆనందించే వోపికా తీరికా వుండదు మమతాదేవికి. రోజూ ఓ మాలకట్టి మమతాదేవి కోసం డ్రస్సింగ్ టేబుల్‌మీద వుంచుతుంది సుభద్ర. ఒకరోజు అంత దూరంలో మమతాదేవి కాంత గంభీరస్వరం వినిపిస్తూంది. "ఎంత నేర్చినా ఆడది ఆడదే. రక్షణ లేకుండా ఈ ప్రపంచంలో ఎలాగ బ్రతుకుతుంది. నువ్వంటే అతడికి ఇష్టమేనంటున్నావు. నువ్వు తల్లివి కాబోతున్నావు. అందుకోసమైనా నువ్వు నీ ఆలోచన కాస్త విడావంగా తీసుకో" అంటూ ఎవరితోనో చెప్తూంది.

కొమ్మ కొమ్మకీ ఒక పువ్వు. అన్నటు వున్నావు. నువ్వొచ్చే సంగతి అయ్యగారు చెప్ప



విమర్శ

ఓ సభలో—

ఓ వ్యక్తి అనర్గళంగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రసంగిస్తున్నాడు.

సభికుల్లో పన్యాసిరావుకి సందేహం వచ్చింది.

"ఎవరాయన ?" అడిగాడు పక్కనున్న వ్యక్తిని.

"నిన్ననే పదవి కోల్పోయిన మంత్రిగారు" చెప్పాడతను.

—వి ఎ. రాజు (ఆమదాలవలస)

గుండె గుండెకీ ఒక బాధ కాబోలు అనుకుంటూ లోపలికి వచ్చేసింది సుభద్ర.

*  *  *

మనసూ శరీరం దూదిపింజలా తేలిపోతుంటే ఇంటికొచ్చింది సుభద్ర. అంత సంతోషానికి కారణం డాక్టర్ వినయ్ ఇచ్చిన మెడికల్ రిపోర్టు.

తనకి సంబంధించిన సామానంతా ఓ సంచీలో సర్దుకుంది. జానకమ్మ పాదాలకి నమస్కరించింది. తనకో కొత్త జీవితాన్నిచ్చిన చలపతిగారికీ, మమతాదేవికీ చెప్పుకోవటానికి కృతజ్ఞతలే తప్ప ఇవ్వటానికి మరేమీలేవు సుభద్ర దగ్గర.

ఆ సాయంత్రమే క్రిష్టాపురం బస్సు ఎక్కింది సుభద్ర.

*  *  *

'ఏదయినా అవసరమొస్తే అతనేమైనా గొడవచేస్తే నాకు వచ్చి చెప్పు' అంటూ చలపతిగారు ఇచ్చిన ఆసరాని పదే పదే మననం చేసుకుంది.

బస్సు దిగి నడుస్తూంది సుభద్ర. చేలమీంచి వచ్చే చల్లనిగాలి.

పిల్లల్ని చూడబోతున్న సంతోషం. సంకోచం, భయం, వుద్వేగం ఇన్ని అనుభూతులు ఆమెని వుక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

పాలగౌరి ఎదురయింది. "జున్నుముక్కలా


కావలెను

కడప జిల్లాలోని వివిధ ప్రాంతాలలో మా సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న భారతి కాన్వెంట్లలో పనిచేయడానికి ఇంటర్ డిగ్రీ పాసైన లేడీటీచరు కావలెను. ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పించి మంచి వేతనం ఇవ్వబడుతుంది. ప్రైవేటుగా ట్యూషన్లు చెప్పుకునే అవకాశంకూడా కల్పించబడుతుంది. దరఖాస్తు ఫారములకై 35 పైసల స్టాంపులు అంటించి స్వంత అడ్రసు వ్రాసిన కవరు పంపండి. INDIAN YOUTH CLUB (Regd.) 1/6, RAVINDRA NAGAR, CUDDAPAH—3. (A.P.) (CA-9697)

తెల్ల వెంట్రుకలు

డై అవసరంలేదు. మా ఆయుర్వేద చికిత్స (ఆయిల్) వల్ల తెల్లవెంట్రుకలు మామూలు నలుపుతో నిక్కమారిస్థిరంగావుంటాయి. మెదడును చల్లపరచి, జ్ఞాపకశక్తిని వృద్ధిచేస్తుంది. మెదడుతో పనిచేసే వారికివరప్రసాదిని. పూర్తికోర్సు చికిత్సకు ధర రు. 30/- పోస్టేజి, పాకింగ్ అదనం.

తెల్ల మచ్చలు

మాచికిత్స ప్రారంభించినవెంటనే మచ్చల రంగులో మార్పు కన్పిస్తుంది. మా చికిత్సను పొంది అది ఎలా పనిచేస్తుందో ప్రయత్నించండి. పూర్తి జబ్బు పూర్తి వివరాలు వ్రాసి ఉచితమందు పాకెట్ పొందండి.

ప్రైవేట్ జబ్బు

స్వప్న స్ఖలనం, ఉన్నట్టువుండి అరచుట శుక్ల నష్టం దురలవాట్ల వల్ల కలిగే ప్రమాదకర వ్యాధులలో బాధపడుతున్నారా? విజయవంతంగా చికిత్సకు పూర్తి వివరాలు పంపండి.

SHYAM AYURVED PHAVAN (5)

P.O. Katri Sarai (Gaya) 805 105



కళ

"కళల విషయంలో మీరేమైనా కృషి చేశారా?" అడిగాడు విలేకరి కాశేశ్వరరావుని.

"ఆహాం.... మా పెద్దమ్మాయికి సూర్యకళ, చిన్నమ్మాయికి చంద్రకళ, మూడో అమ్మాయికి శశికళ, అబ్బాయికి కళాసాగర్ అని పేర్లుపెట్టాను" చెప్పాడు కాశేశ్వరరావు.

—కె. మహేష్‌కుమార్ (రాజమండ్రి)

లేదమ్మా" అంటూ పలకరించింది. దాంతో ఒక అనుమానం తీరింది.

రామాలయం దగ్గర పూజారి ఆపాడు. "అదృష్టవంతురాలివమ్మా. నిన్నెవిమిటి నిజంగా రఘురాముడే. డబ్బు కోసం చూసుకోకుండా టవును ఆస్పత్రిలో వైద్యం చేయించాడు. యాడాదినుంచీ నిన్ను చూసుకోవటం, పిల్లల్ని సంభాళించుకోవటంతో సతమతమై పోయాడు. రెండువేలయిందట. డబ్బుదేముందిలే. పచ్చగన్నేరు పువ్వులా వున్నావు" అంటూ దీవించి పంపాడు.

ఒక్కసారిగా ఎక్కడలేని నీరసం ఆవహించింది సుభద్రను. ఒంట్లోని రక్తమంతా జివ్వున లాగేసినట్లయింది. ఎలాగో ఇల్లు చేరింది.

పిల్లలు తల్లిని చుట్టుకున్నారు. ఏడాది కబుర్లన్నీ పొల్లుపోకుండా చెప్పారు. వారం వారం నాన్న నీ దగ్గరకు వచ్చినప్పుడల్లా మేం చందం బాబాయి దగ్గర పడుకునే వాళ్ళం" అని చెప్పారు.

ఇల్లంతా తిరిగిచూసి వంట చేసిందిసుభద్ర.

"నాన్నా అమ్మ వచ్చేసింది" అంటూ పిల్లలు గోలగోలగా అరవటం విని అక్కడే ఆగిపోయింది.

రఘురాం స్నానానికి వెడుతూ వంట గది వేపు వోరగా చూశాడు.

పిల్లలు అన్నాలు తిని పుస్తకాలు పట్టుకున్నారు. సుభద్ర రఘురాంకు వడ్డించింది.

"నువ్వు తిన్నావా?"

"లేదు"

"పెట్టుకో" సుభద్ర వడ్డించుకుంది.

రఘురాం భోజనం ముగించి పేపరు పట్టుకుని కూర్చున్నాడు. వంటగది సరి పిల్లల మధ్యగా పడుకుంది. పిల్లల్ని తనివితీరా దగ్గరకు తీసుకుంది సుభద్ర.

తలుపు చప్పుడు విని తలతిప్పి చూసింది. గుమ్మంలో రఘురాం ఆహ్వానిస్తున్నాడు. స్తంభించిపోయింది సుభద్ర. మనసు మెదడు పనిచెయ్యటం ఆగిపొయ్యాయి. రఘురాం తన గదిలోకి వెళ్ళి పడుకున్నాడు.

చచ్చిందో బ్రతికిందో తెలుసుకోవటానికి కూడా ఇష్టపడని మనిషి ఎంత చక్కగా పక్కలోకి పిలుస్తున్నాడు. ఒక్కవోదార్పు, లాలింపు సానుభూతి అతని నోటినుంచి వచ్చివుంటే సుభద్ర వెళ్ళి అతన్ని అల్లుకుపోయేదేమో. సంఘర్షణ– ఎంత నాటకం– ఎంత అబద్ధం, మేడివండువంటి యితన్ని పూజారి రఘురాముడితో పోల్చాడు– అసహ్యంతో వొళ్ళు కంపించింది. తాను రాకపోతే చచ్చిపోయిందని చెప్పి మళ్ళా పెళ్ళికొడుకయ్యేవాడు. అభిమానపడి తాను వెళ్ళిపోతే ఏడాది బయట తిరిగివచ్చింది అని అపనిందలపాలుచేసేవాడు. తాను మాత్రం రఘురాముడే. సుభద్ర రక్తం ఉడుకులెత్తింది.

ఒక స్వార్థపరుడి దగ్గర నిస్సహాయురాలిలా పడివుండటం అవివేకం. ఇతడు మళ్ళీ పెళ్ళాడి రఘురాముడివలె – మెరుపులాంటి ఆలోచన వచ్చింది.

రఘురాముడు రావణుడనిపించుకోవటానికి ఇష్టపడడు. ఇన్నాళ్ళు తన అమాయకత్వం, నిస్సహాయతని ఆధారంచేసుకుని కీలుబొమ్మలా ఆడించాడు. అతని తప్పు అతను తెలుసుకునేలా చెయ్యటమే తగిన శిక్ష.

సుభద్రకి కొండంత ధైర్యం వచ్చింది. అల్మారు పై అరలోంచి చేతికందిన వస్తువు తీసుకుని గదివైపు నడిచింది. గుమ్మం దగ్గర ఆగి క్షణం భర్తవైపు చూసింది. మరుక్షణం తలుపులాగి తాళం బిగించింది లోపల్నుంచి అతనేమంటున్నా వినదలుచుకోలేదు.

రాజా నోటుబుక్‌లోంచి ఒక పేజీ చింపి యిలా రాసింది.

అరచి గోలపెట్టి నీకు నువ్వే రఘురాముడ్ని కానని రుజువుచేసుకోకు. నాకు ప్రాణదానం చేసిన డాక్టరుగార్నీ, ఆశ్రమమిచ్చిన లాయరు గారినీ వెంటబెట్టుకుని వచ్చేస్తాను తెల్లవారేసరికి.

కాగితం మడిచి తలుపు కిందినుంచి లోపలికి తోసింది.

పనిమీద టవున్‌కి వెళ్తున్నానని తెల్లవారేలోపు వచ్చేస్తాననీ రాజుకి చిన్న ఉత్తరం రాసి లేవగానే కనిపించేలా పక్కమీద పొత్తుపెట్టి వుంచింది.

తలుపు వోరగా వేసి వీధిలోకి నడిచింది. దూరాన మెరుపు మెరిసింది. ❋


## జ్యోతిష వ్యాసావళి

పాశ్చాత్య పద్ధతిలో జాతకాలు వేయడం, ఫలితాలు చెప్పడం తెలుసుకోదలచినవారు సభ్యులుగా చేరవచ్చు. వి. వి. రావ్ లియో ఎస్ట్రో అకాడెమీ 1-4-886/1/8 నూతీ లాకారం, హైదరాబాద్-500380.

## పాణిగ్రహణం

అన్ని మతములకు, అన్ని కులములకుచెందిన వధూవరులు కావలసినవారు వధూవరుల వివరములను 10 రోజులలోగా ఇవ్వవలెను. వివరములురహస్యముగా ఉంచబడును. స్టాంపులు అంటించిన కవరుపంపవలెను. యస్. ప్రసాదరావు (ఆలిండియా మారేజివ్ ఆర్గనైజర్) 4/78 నూతీసల్లకుంట, హైదరాబాదు-44

(CA-III)

## డా॥ పి. వి. కె. రావ్, B.A.

వైద్యవిద్వాన్, వైద్యభారతి, సెక్స్ స్పెషలిస్టు, వివాహము వాయిదా వేయనవసరములేదు.



నూతనప్రయోగం సరములు. బలహీనత, శీఘ్రస్కలనములకు ఆయుర్వేదచికిత్స. పోస్టుద్వారా చికిత్స కలదు.

రావూస్ క్లినిక్.

టి. బి. రోడ్, 700-తెనాలి ఫోన్: 1010.

Suvarna Agencies Vijayawada

## హిప్నాటిజం నేర్చుకోండి

స్వయంగాగాని, పోస్టు ద్వారాగాని నేర్చుకోవచ్చు. కోర్సు పూర్తి చేసిన వారందరు హిప్నటైజ్ చేయగలరు. హిప్నాటిజం అంటే ఏమిటి? దానివల్లలాభమేమిటి? అందరూనేర్చుకోగలరా? మొదలైన వివరములకు ఆది వారములలో స్వయంగా కలుసుకోండి. లేదా పోస్టుద్వారా వివరములకు రు 5/-లు ఎం.ఓ చేయండి.

డాక్టర్ వాసూస్ హోమియోపతీ & హిప్నోథెరాపీ హాస్పిటల్.

మాడపాటి గర్ల్స్ స్కూలు ప్రక్కన, నారాయణగూడా, హైదరాబాద్